# మానవ మనుగడకు మూలం మొక్కలే



మెదక్ కలెక్టరేట్‌లో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



నర్సాపూర్ అర్బన్‌పార్కులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, అటవీశాఖ అధికారులు

- అశోకుడి తర్వాత యజ్ఞంలా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్
- హరితహారానికి గ్రీన్ బడ్జెట్ కింద 10 శాతం నిధులు
- హరితహారంతో పెరిగిన పచ్చదనం
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- మెదక్ కలెక్టరేట్‌లో ఘనంగా హరితోత్సవం
- అడవుల పునర్జీవనానికి సీఎం కేసీఆర్ పెద్దపీట
- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- నర్సాపూర్ అర్బన్ పార్కులో మొక్కలు నాటిన ఎమ్మెల్యేలు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

మెదక్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): మానవ మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడుతాయని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. అశోకుడి తర్వాత మొక్కలు నాటించడం, చెరువుల తవ్వకం లాంటి బృహత్తర కార్యక్రమాలను సీఎం కేసీఆర్ చేపట్టారన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్‌లో హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. పెద్ద ఎత్తున చేపట్టిన మాస్ ప్లాంటేషన్ సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో హరితహారం విజయాలు గోడ పత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశాల్లో ఒక మనిషి ఆక్సిజన్ తీసుకోవడానికి 30 చెట్లు ఉంటే, మన దగ్గర 30 మందికి ఒక చెట్టు కూడా లేదన్నారు. భవిష్యత్తు తరాలు హాయిగా, ఆరోగ్యంగా జీవించడానికే సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమం చేపట్టి 8 విడతల్లో రాష్ట్రంలో 273 కోట్ల మొక్కలు నాటించారన్నారు. దీంతోపాటు, గ్రీన్ బడ్జెట్ కింది 10 శాతం నిధులు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. అడవుల పునర్జీవనానికి కృషి చేస్తుండడంతో తెలంగాణలో నేడు 7.7 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. ఇది దేశ చరిత్రలోనే రికార్డన్నారు.

**హరితహారంలో భాగస్వాములు కావాలి: కలెక్టర్**

కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి విజన్, దార్శనికత, అటవీ శాఖ సాంకేతిక మార్గదర్శకాల మేరకు సూక్ష్మ ప్రణాళికతో పని చేయడం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టి భాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించుకున్నామన్నారు. 9వ విడత హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి డాన్స్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా అటవీ శాఖాధికారి రవిప్రసాద్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్, జిల్లా అధికారులు శ్రీనివాస్, రాధాకిషన్, రాజిరెడ్డి, శంకర్, కృష్ణమూర్తి, విజయశేఖర్‌రెడ్డి, విజయలక్ష్మి, సుధాకర్, మెప్మా పీడీ ఇందిర, డీసీవో కరుణ, వ్యవసాయాధికారి ఆశాకుమారి, ఎంపీపీ యమున, కో-ఆప్షన్ సభ్యుడు మన్సూర్, కౌన్సిలర్లు, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

**శివ్వంపేటలో..**

శివ్వంపేట, జూన్ 19: తెలంగాణలో హరితహారం పథకంతో రాష్ట్రంలో పచ్చదనం పెరిగిందని మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని అర్బన్ పార్కులో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, కలెక్టర్ రాజర్షి షాతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చి పదో సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. మానవ మనుగడ కోసం చెట్లే ప్రాణాధారమని గ్రహించిన సీఎం కేసీఆర్ ప్రతిఒక్కరూ మొక్కలు నాటేలా గ్రామస్థాయి నుంచి చైతన్య పర్చి హరిత విప్లవం తీసుకొచ్చారన్నారు. హరితహారంలో పెట్టిన మొక్కలతో అటవీ సంపద పెరిగి, వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయన్నారు. భూగర్భజలాలు సైతం పెరిగాయన్నారు. మొక్కలు నాటడం నిరంతర ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్లు రాజుయాదవ్, వెంకటరాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ రాంచందర్, నాయకులు బోగ చంద్రశేఖర్, కుమ్మరి నగేశ్, పంబళ్ల భిక్షపతి, ఆంజనేయులుగౌడ్, రమణాగౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్, ఫారెస్టు రేంజ్ అధికారి అంబర్‌సింగ్, సెక్షన్ అధికారి సత్యానారాయణ, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌తో హరిత విప్లవం: సునీతారెడ్డి**



రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మొత్తం భూభాగంలో 33 శాతం ఉండాల్సిన అడవులు పలు కారణాల రీత్యా క్షీణించాయని, సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా హరితహారం కార్యక్రమం చేపట్టి, 85 శాతం మొక్కలు బతికేలా అధికారులు, ప్రజాప్రతినిధులను బాధ్యులను చేశారన్నారు. తద్వారా హరిత విప్లవ ఫలాలు సాధించామన్నారు.

**యుద్ధప్రాతిపదికన మొక్కలు నాటాలి -నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**




నర్సాపూర్ శాసన సభ్యుడు మదన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రి సిద్దిపేటలో ఒకేరోజు 10 వేల మొక్కలు నాటి పచ్చదనానికి ఇస్తున్న ప్రాముఖ్యతను వివరించారన్నారు. అడవుల పరిరక్షణకు జిల్లా అటవీ అధికారులకు, కలెక్టర్లకు పూర్తి అధికారాలిచ్చారని తెలిపారు. మొక్కలు భవిష్యత్తు తరాలు ఆరోగ్యవంతంగా జీవించడానికి దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదినక మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.



నర్సాపూర్ అర్బన్ పార్కులో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యేలు, కలెక్టర్, అదనపు కలెక్టర్



మెదక్‌లోని కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



ఆటవీ శాఖ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్, కలెక్టర్ తదితరులు




మెదక్ కలెక్టరేట్‌లో విద్యార్థినులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# సీఎం కేసీఆర్‌తోనే అద్భుతాలు

- చెట్టుతో ప్రతిఒక్కరికీ రుణానుబంధం
- హరితహారంతో పెనుమార్పులు
- నాటిన మొక్కలను కాపాడుకోవాలి
- హరితోత్సవంలో చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్



మాట్లాడుతున్న హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్



విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కంది, జూన్ 19: తెలంగాణలో అమలుచేస్తున్న ప్రతి పథకంతో మంచి ఫలితాలు, అద్భుతాలు సాధించడం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని టీఎస్ చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. బృహత్తరమైన హరితహారం పథకంతో పచ్చదనం, అటవి సంపద పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కంది మండలం చేర్యాల్ గ్రామ శివారులో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, పలు శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిని చింతా ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టుతో ప్రతిఒక్కరికీ రుణానుబంధం ఉన్నదని, ఆక్సిజన్ ఇచ్చి ఆరోగ్యాలను కాపాడేది చెట్లేనని గుర్తుచేశారు. నాటిన ప్రతి మొక్కను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉన్నదన్నారు. హరితహారంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 8.70 కోట్ల మొక్కలు నాటారన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.

**పచ్చదనంతో ఆహ్లాదం: కలెక్టర్ శరత్**

దశాబ్ది ఉత్సవాలను పండుగలా నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉన్నదని కలెక్టర్ శరత్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు పరిస్థితులు, వచ్చిన తర్వాత పరిస్థితులు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నదన్నారు. నాడు హరితహారం లేదు, రైతు బంధు లేదు, రైతు బీమా లేదు, కల్యాణలక్ష్మి లేదన్నారు. ప్రైవేట్ నర్సరీలు మాత్రమే ఉండేవని, అక్కడే మొక్కలు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. జిల్లాలోని 647 పంచాయతీల్లో ప్రభుత్వ నర్సరీలు, 747 గ్రామాల్లో పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. నాటిన మొక్కలు చెట్లై, రోడ్లకు ఇరువైపులా పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు. హరితోత్సవంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో 10 లక్షల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకున్నామని, మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. చేర్యాల్‌లో 6వేల మొక్కలు నాటామని, వాటిని పరిరక్షించాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరళా పుల్లారెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ కంది మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు చేర్యాల ప్రభాకర్, విజయేందర్‌రెడ్డి, సర్పంచ్ శ్రవణ్‌కుమార్, డీఆర్డీవో శ్రీనివాస్, డీఎఫ్‌వో శ్రీధర్, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంపీవో మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుదీర్‌రెడ్డి పాల్గొన్నారు.